క్లుప్తంగా

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

పెద్దఅడిశర్లపల్లి : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతులు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి డబ్బులు త్వరితగతిన రైతు ఖాతాలో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ అధి కారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులున్నారు.

డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న శాస్త్ర పాఠశాల యాజమాన్యం

మిర్యాలగూడ : హైదరాబాద్ కాసుల చిత్ర అకాడమీ ఇటీవల నిర్వహించిన రామాయణం అంశంలో అంతర్జాతీయ ఆన్‌లైన్ డ్రాయింగ్ పోటీలో పట్టణంలో శాస్త్ర పాఠశాల విద్యార్థులు అక్షిత్, నిఖిల, స్నేహిత, వైష్ణవి, ఉదయలక్ష్మీ, వైశాలికలు వేసిన రామాయణంపై వివిధ ఘట్టాలకు సంబంధించిన చిత్రాలకు ప్రశంసపత్రాలు లభించాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రామాయణం ఇతివృత్తంపై పూర్తిగా చి త్రాన్ని గీసిన విద్యార్థిని సీహెచ్.శృతికీర్తనకు బ్రాంజ్ మెడల్ లభించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజ్‌గోపాల్, డ్రాయింగ్ మాస్టర్ విజయ్‌లు అభినందించారు.

ఆర్థిక సాయం అందజేత

చింతపల్లి : మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన ఆలంపల్లి తేజస్విని అండర్ 14 నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపికైంది. మంగళవారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు రూ.17వేల ఆర్థిక సాయం అందజేశారు. వింజమూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 9వతరగతి చదువుతున్న తేజశ్విని నిరుపేద కుటుంబ కావడంతో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించనున్న నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్ రవాణ ఖర్చుల నిమిత్తం ఆసాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సముద్రాల నగేష్, వందనపు ఆంజనేయులు, హరిప్రసాద్, ఆగిరి రవి, బోలసాని సత్యనారాయణ, దాచేపల్లి మధు, ఆకారం శ్రీకాంత్ పాల్గొన్నారు.

మహాకూటమి మండల అధ్యక్షుడిగా కృష్ణయ్య

త్రిపురారం : తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి(టీఎస్ఎమ్‌కే) త్రిపురారం మండల అధ్యక్షుడిగా బోర్రాయిపాలెం గ్రామానికి చెందిన మొండికత్తి కృష్ణయ్య నియమితులయ్యారు. ఈ మేరకు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆ సంఘం సభ్యుల సమావేశంలో మహకూటమి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాదిగ మొండికత్తి కృష్ణయ్యకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మాలధారులకు నిత్యాన్నదానం

హాలియా : కార్తీక మాసోత్సవం సందర్భంగా అయ్యప్ప, ఆంజనేయ, శివ మాలధార స్వాములకు ఐదు రోజుల పాటు నిత్యాన్నదానం చేయనున్నట్లు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి తెలిపారు. అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం, హనుమాన్ శక్తి జాగరణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి, హనుమాన్ ఆలయ ప్రాంగణంలో మాలధరించిన స్వాములకు దాత బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్న దానం కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఆలయంలో బుసిరెడ్డి పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి మోహన్‌రావు, తిరుమలగిరి సాగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, రామాలయం పూజారీ వెంటాచారి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, కృష్ణారెడ్డి, రాజయ్య, శివానందరెడ్డి, నాగార్జున రెడ్డి, సజ్జన్, నితిన్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయాలి

హాలియా : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోరే రమేష్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ అనుముల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ పనులు చేపట్టిందని నేడు ఆ పనులు బేస్‌మెంట్ స్థాయి వరకే పరిమితమైయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతంగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వర్షిత్‌కుమార్, జోసెఫ్, సాయి, మధు, కిరణ్, కార్తీక్ పాల్గొన్నారు.

పోలీస్ అవుట్ పోస్ట్ లేక ఇబ్బందులు

- దేవరకొండ ఏరియా ఆస్పత్రిలో బాధితులకు తప్పని నిరీక్షణ
- పోలీసు అధికారులకు పలుమార్లు విన్నవించిన ఆస్పత్రి సూపరింటెండెంట్

దేవరకొండ : ప్రభుత్వ ఆస్పత్రి.. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి ప్రతి రోజూ పెద్ద ఎత్తున రోగులు వైద్య సేవలకు వస్తుంటారు. దీంతో రోగులకు వైద్య సేవలను చేరువ చేసేందుకు గాను అధికారులు ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బంది పోస్టులను ఇప్పటికే , దాదాపుగా పూర్తిస్థాయిలో భర్తీ చేశారు.అంతేగాకుండా అత్యవసర కేసులు కూడా ఇక్కడ ఎక్కువగానే నమోదవుతుంటాయి. దేవరకొండ మీదుగా కోదాడ- జడ్చర్ల, కొండమల్లేపల్లి, పీఏపల్లి, చింతపల్లి మండలాల మీదుగా నాగార్జునసాగర్- హైదరాబాద్ ప్రధాన రహదారులు ఉండడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటాయి.ఈ క్రమంలో ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను వైద్య చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రాంతీయ వైద్యశాలకు తరలిస్తుంటారు. ముఖ్యంగా ఎమ్ఎల్‌సీ(మెడికో లీగల్ కేసులు)లో ఇబ్బందులు తప్పడంలేదు. అంతేగాకుండా


దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రి

ఇతర అత్యవసర కేసులు నెలకు దాదాపుగా 100కు పైగా వస్తున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు.

అమలుకు నోచుకోవడం లేదు..

ప్రాంతీయ ఆస్పత్రి ఆవరణలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాల్సి ఉండగా అది నేటికీ అమలుకు నోచుకోలేదు. ఆస్పత్రిలో అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలంటూ గతంలో ఆస్పత్రి వైద్యులు పోలీసు ఉన్నతాధికారులకు సైతం నివేదించారు. కానీ నేటికీ అవుట్ పోస్ట్ ఏర్పాటు అమలుకు నోచుకోలేదని పలువురు పేర్కొంటున్నారు. గతంలో పలుమార్లు వైద్యసిబ్బందితో రోగుల బంధువులు వాగ్వాదానికి దిగిన ఘటనలు కూడా అనేకం. అవుట్ పోస్ట్ ఏర్పాటు కాకపోవడంతో దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల పరిధిలో ప్రమాదాలు జరిగినప్పుడు పోలీసులకు సైతం ప్రమాదాల్లో గాయపడిన వారి పూర్తివివరాలు తెలియరావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం



దేవరకొండ ప్రాంతీయ వైద్యశాల ఆవరణలో పోలీసు అవుట్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సంబంధిత పోలీసు శాఖ అధికారులకు ఇప్పటికే పలుమార్లు నివేదించాం.అవుట్ పోస్ట్ ఏర్పాటుతో మెడికో లీగల్ కేసులతో పాటు ఆస్పత్రి ఆవరణలో భద్రత మరింత మెరుగవుతుంది.అంతేగాకుండా ఇటీవల స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దృష్టికి సైతం తీసుకెళ్లాం.ఇందుకు గాను పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

– మంగ్తానాయక్, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్


చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కోరారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 200మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఆపద సమయాల్లో సీఎం సహాయనిధి ఆపన్నహస్తంలా ఆదుకుంటుందన్నారు.అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ, నాయిని మాధవరెడ్డి, సంజీవరెడ్డి, సిరాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

రేపు మండలస్థాయి చెకుముకి టెస్ట్

హాలియా : చెకుముకి సంబరాల్లో భాగంగా తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండలస్థాయి చెకుముకి పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ పరీక్ష జిల్లా కన్వీనర్ వంగూరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయిలో ఇలా మూడు భాగాల్లో సైన్స్, గణితం అంశాలపై పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. .ఇప్పటికే ఈనెల 7న పాఠశాల స్థాయిలో అన్ని పాఠశాలాల్లో పరీక్షలు నిర్వహించారని, ఆ విద్యార్థులు పాఠశాల నుంచి జట్టుగా మండల స్థాయి పరీక్షకు హాజరుకావాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కోరారు. ఉదయం 10 గంటలకు పరీక్షలు నిర్వహించి 12గంటల వరకు ఫలితాలు, ఎంపికైన విద్యార్థుల వివరాలను తెలియజేస్తామని తెలిపారు.పూర్తి వివరాల కోసం ఫోన్ నంబర్ 9014966743ను సంప్రదించాలని కోరారు.

సామాజిక సర్వేలో తప్పులు ఉండొద్దు

మిర్యాలగూడ టౌన్ : సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సర్వేలో తప్పులు లేకుండా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మండల తహసీల్దార్ హరిబాబు అన్నారు. మంగళవారం పట్టణంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మండలంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను మండల తహసీల్దార్ హరిబాబు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపై ప్రజల్లో ఎలాంటి అపోహలు వద్దని, సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సర్వేలో మున్సిపాలిటీలోని 48వార్డుల్లో 31,787 గృహాలకు గాను ఇప్పటి వరకు 29,729 గృహాల పూర్తయినట్లు


సర్వే వివరాలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయితీలుండగా 21,650 గృహాలకు గాను 20,474 గృహాల సర్వే పూర్తయినట్లు తెలిపారు.

ఆర్టీసీ డిపో ఎదుట సీఐటీయూ ధర్నా


మిర్యాలగూడ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ డిపోల్లో కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డిపో ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ గుర్తింపు ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు లేకుండా చేసి కార్మికులను వేదింపులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడితే కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌రెడ్డికి పడుతుందన్నారు. కార్మికులకు అందాల్సిన సీసీఎస్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీ యూ నాయకులు సత్యనారాయణరావు, దేవయ్య, ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు వినయ్‌కుమార్, కృష్ణయ్య, రాములు, వెంకన్న, వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, కొడిరెక్క మల్లయ్య, బొంగరాల మట్టయ్య, చెన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యం అందించాలని వినతి

వేములపల్లి(మాడ్గులపల్లి) : ప్రభుత్వం పేదలకు ఉచితంగా విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు జిల్లా నగేష్ అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో తహసీల్దార పద్మకు వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యతోపాటు ఆధునీక ఆస్పత్రులను నిర్మించి పేదలకు ఉచిత వైద్యం అందించాలన్నారు. ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్టయ్య, క్రాంతి, బాలరాజు, శివకృష్ణ, శివన్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించాలి

త్రిపురారం : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిసారించాలని ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) త్రిపురారం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ నరేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం పేద ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు వంటివి వెంటనే నెరవేర్చాలని కోరుతూ మండల కేంద్రంలో తహసీల్దార్ గాజుల ప్రమీలాకు డీఎస్పీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోకన్వీనర్ శ్రీకాంత్, నాగరాజు, కార్యదర్శి వెంకట్, శివ, రాజ శేఖర్, నరేష్, రహీమ్, పాష, దత్తాత్రేయ పాల్గొన్నారు.


త్రిపురారం : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న డీఎస్పీ అధ్యక్షుడు నరేష్

హాలియా : బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) ఆధ్వర్యంలో మంగళవారం మండల డిప్యూటీ తహసీల్దార్ రఘుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గోవర్ధన్, లక్ష్మణ్, వంశీ, శేఖర్, తేజ, గిరి, కోటేష్, సురేష్, ఉన్నారు.

ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

దేవరకొండ : భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని పట్టణంలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన మాట్లాడారు. భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానిగా ఆమె చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. 1976లో బంజారాలను పేదరికం నుంచి విముక్తులను చేసి ఆర్థిక, రాజకీయ అవకాశాల ను కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంఏ సిరాజ్‌ఖాన్, నాయిని మాధవరెడ్డి, ఎండీ యూనూస్, వేణుధర్ రెడ్డి, పున్న వెంకటేష్, వడ్త్య దేవేందర్, వెంకటేష్‌గౌడ్, రుక్మారెడ్డి, శిరందాసు కృష్ణయ్య, నల్లగాసు జాన్‌యాదవ్, బిక్కునాయక్, ఆయా మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.


మిర్యాలగూడ : ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, తదితరులు


దేవరకొండ : ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

ఇందిరాగాంధీకి నివాళి

మిర్యాలగూడ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకల సందర్భంగా మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి, సాగర్‌రోడ్డులోని విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సుస్థిర పాలన అందించి దేశ ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు చేసి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్‌అలీ, గాయం ఉపేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సైదులు, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, రామకృష్ణ, జావిద్, శ్రీనివాస్, జగ్గారెడ్డి, రామలింగయ్య, నారాయణ, నరసింహ, శ్రీనివాస్, పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండలో దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్, కౌన్సిలర్లు మంగ్తానాయక్, బిన్ని, నాగరాజు, ఉంగరాల శ్రీను, కాటు కృష తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, ముత్యాలు, రవినాయక్, సైదులు, జగదీష్ పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్ పంపిణీ

పెద్దవూర : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదగిరిగౌడ్, యూత్ అధ్యక్షుడు మురళీయాదవ్, ఏఎంసీ డైరెక్టర్ వెంకన్న, పాల్గొన్నారు.


హాలియా : రోగులకు బ్రెడ్ పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హాలియా : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఆస్పత్రిలో ఉన్న రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సర్దార్ నాయక్, నర్సింహ్మా, హరిబాబు, రాజశేఖర్, నాగరాజు, శ్రీకాంత్, మహేష్, కోట శివ, లింగాల మహేష్, విశ్వనాథ్ తదితరులు ఉన్నారు.

త్రిపురారం : భారత మాజీ ప్రదాని ఇందిరా గాంధీ 107వ జయంతి వేడుకను త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో మంగళవారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, త్రిపురారం పట్టణ అధ్యక్షుడు అనుముల వెంకట్ రెడ్డి, బిట్టు రవి, భరత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు పీబీ రవి, శ్రీనివాస్, సైదులు, శ్రీనివస్ రెడ్డి, రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

త్రిపురారం : విద్యార్థుల ఆరోగ్యంపై పాఠశాల సిబ్బంది ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వసతి గృహంలో చిన్నారుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని త్రిపురారం ఎంఈఓ రవి నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ కాలనీలోని ఎస్టీ మినీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన నిర్వహించే న్యాక్ పరీక్షలకు 3వ తరగతి విద్యార్థులను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏకాగ్రతతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. చలికాలం కావడంతో విద్యార్థులు నిద్రించే గదులను పరిశీలించారు. చలికి ప్రత్యేక వసతులు కల్పించాలన్నారు. అనంతరం ట్రైబల్ సొసైటీ గురుకులం నుంచి విద్యార్థులకు వచ్చిన స్కూల్ బ్యాగ్స్. టవల్స్, బెడ్ షీట్స్, కార్పెట్స్, భోజనం ప్లేట్లను విద్యార్థులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు భారతీ, సక్రీ, కమలాదేవి, సరోజ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ రవి నాయక్

డీఏపీకి ప్రత్యామ్నాయంగా సూటి ఎరువులను వాడాలి

మిర్యాలగూడ : రైతులు వరిపంటకు వాడే డీఏపీకి ప్రత్యామ్నాయంగా సూటి ఎరువులైన సింగిల్ సూపర్ పాస్ఫేట్, యూరియా, పొటాష్ వంటివి వాడాలని ఏడీఏ దేవ్‌సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేలలో మొక్కలకు అందకుండా, నిరుపయోగకర రూపంలో ఉన్న భాస్వరం నిలవ్వలను, మొక్కలకు ఉపయోగకరంగా మార్చే పీఎస్‌బీ ద్రవ రూపంలోనైనా పొడి రూపంలోనూ లభ్యమవుతుందన్నారు. దీన్ని విత్తనశుద్ధి ద్వారా, నేలలో నేరుగా సేంద్రియ ఎరువులోగాని బాగా చిలికిన పశువుల ఎరువులో గాని కలిపి చల్లుకోవచ్చన్నారు. అదేవిధంగా కాంప్లెక్స్ రూపంలో లభించే 20:20:10, 14:15:14, 10:26:26 వీటిని కూడా డీఏపీకి ప్రత్యామ్నాయంగా రైతులు ఉపయోగించుకోవచ్చన్నారు. డీలర్లు డీఏపీ గాని ఇతర ఎరువులను రైతులకు ఎమ్మార్పీ ధరలకు మాత్రమే అమ్మాలని సూచించారు.

ఎమ్మెల్యేకు గిరిజన సంఘం నాయకుల బహిరంగ లేఖ

మిర్యాలగూడ టౌన్ : దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని వెంటనే భవన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రవినాయక్ మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బహిరంగ లేఖ రాశాడు. అనంతరం వారు మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు పదిశాతం కూడా చేపట్టలేదని, అత్యధికంగా గిరిజనులు ఉండేది ఈమండలంలోనేన్నారు. ఈ భవనం నిర్మాణం పూర్తి చేసి గిరిజనుల విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేయాలని ఆ లేఖలో వివరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీనునాయక్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు వాంకుడోతు అఖిల్‌నాయక్, నాయకులు తదితరులున్నారు.

డీఎస్పీకి వినతి

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ డివిజన్ పరిధిలో బంగ్లాదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఇక్కడ ఉంటున్న వారిపై నిఘా పెంచాలని కోరుతూ బీజేపీ నాయకులు మంగళవారం డీఎస్పీ రాజశేఖర్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా వలసవచ్చిన వారు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా మగ్గం పనిచేస్తూ మహిళలను లవ్ జీహాద్ పేరుతో హిందూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇతర రాష్టల నుంచి వచ్చిన వారిని గుర్తించేందుకు పోలీసులు చొరవ తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఓబీసీ రాష్ట నాయకులు మదన్‌మోహన్, నాయకులు సైదులు, ఓములు, కృష్ణ, యాదగిరి పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి రాపాక సాయికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక సాకేత బాలికల జూనియర్ కళాశాలలో ఏబీవీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి దివస్‌లో భాగంగా ఝాన్సీరాణి లక్ష్మీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యపకురాలు సంధ్యారాణి, ఏబీవీపీ నగర కార్యదర్శి మధుమోహన్ రాజు, కగర సంయుక్త కార్యదర్శి కీర్తి, నగర ఉపాధ్యక్షులు అభి, నగర సంయుక్తి కార్యదర్శి సిరి, నగర మహిళా కన్వీనర్ ప్రణవి, తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : ఏబీవీపీ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సాయి ప్రకాశ్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి చేపూరి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థులు వీర వనిత ఝాన్సీ లక్ష్మీబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిరీష, సంతోష, జయంత్, అర్జున్, అభిలాష్, కల్యాణ్, అఖిల్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ టౌన్ : నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు

విద్యుదాఘాతంతో గేదె మృతి

త్రిపురారం : విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని దుగ్గెపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దుగ్గెపల్లి గ్రామానికి చెందిన రైతు గాదె నర్సయ్య వ్యవసాయంతో పాటుగా గేదెలను సాకుతున్నారు. గ్రామంలో వరి కొతలు కోయడంతో రోజు మాదిరిగానే గేదెలను మేత కోసం సమీపంలో ఉన్న పొలాలకు తోలుకెళ్లారు. గేదెలు మేత మేసుకుంటూ నీరు తాగడానికి దుగ్గెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద దేవులపల్లి రిజర్వాయర్ వద్ద వ్యవసాయ పొలాలకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ స్తంభం వైపు వెల్లింది. అప్పటికే విద్యుత్ మోటార్‌కు ఏర్పాటు చేసుకున్న కరెంటు తీగ తెగి ఉండడంతో విద్యుత్ సరఫరా అవుతుండడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే గేదె మృతి చెందినట్లు తెలిపారు. మండల పశువైద్యాధికారి సూచనల మేరకు గోపాల మిత్ర పంచనామా నిర్వహించారు. గేదె విలువ సుమారు రూ. 95 వేలు ఉంటుందని ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరారు.

జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

చింతపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభల ప్రచార పోస్టర్‌ను మంగళవారం ఆ సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి ఆవిష్కరించి అనంతరం ఆయన మట్లాడుతూ ఈనెల 24న నార్కట్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఆరో జిల్లా మహాసభలకు మండలం నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆనంద్ బాబు, జిల్లా ప్రతినిధి సుందరయ్య, సులేమాన్, కృష్ణయ్య, కిషన్‌లాల్, మల్లేశం, ఏడుకొండలు ఉషారాణి, సంధ్యారాణి, భాగ్యమ్మ ,అర్చన, శ్రీలత, వాణికుమారి, పద్మ, ఎస్.వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, అభిలాష్, పుష్పలత, అనురాధ పాల్గొన్నారు.

డిసెంబర్ 30న నల్లగొండలో సీపీఐ బహిరంగ సభ


మాట్లాడుతున్న పల్లా నర్సింహారెడ్డి

దేవరకొండ : భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 30న నలగొండ ఎన్జీ కళాశాల ఆవరణలో బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో వందేళ్ల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతరం ముందుండి ఉద్యమించిందన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ పోరాటాలు నిర్వహించిందన్నారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు వలమల్ల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దేప సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, జూలూరి వెంకట్రాములు, పగిళ్ల బుచ్చయ్య, తోటపల్లి నగేష్, మైనొద్దీన్, వెంకటయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల అనుమతులు రద్దు చేయాలి

చింతపల్లి : మండల పరిధిలోని నసర్లపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల అనుమతులను రద్దు చేయాలని, బట్టీల్లో జరుగుతున్న పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ మంగళవారం గ్రామస్తులు తహసీల్దార్ రవికాంత్ శర్మ, ఎంపీడీఓ సుజాతలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ నసర్లపల్లి గ్రామానికి ఇటుక బట్టీలు అతి సమీపంలో ఉండడంతో పొగ , దుమ్ము ధూళితో చుట్టుపక్కల రైతులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పెద్ద పెద్ద శబ్దాలతో బాంబు బ్లాస్టింగ్ చేయడం వలన చుట్టుపక్కల రైతుల పొలాల్లో రాళ్లు పడుతున్నాయని పేర్కొన్నారు. ఇటుక బట్టీల కారణంగా రానున్న రోజుల్లో ఊళ్లలో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటుక బట్టీలను తాత్కాలికంగా గ్రామానికి సమీపం నుంచి తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల శ్రీకాంత్, నల్ల కాశయ్య, తోడేటి రవి,మండల నాయకులు కోడిదల శ్రీను,సిరిసనగండ్ల శీను, రాశిక శివ, నల్ల అంజయ్య, నల్ల శ్రీను, నల్ల వెంకటరమణ, శివ, చెన్నయ్య, నల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.